క్లుప్తంగా

నేడు నల్లగొండలో విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : జిల్లా కేంద్రంలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ వేణుగోపాలచార్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ రాంనగర్ ఫీడర్ పరిధిలో లైన్ షిఫ్ట్ పనులు జరుగుతున్న ప్రాంతాలైన మిర్యాలగూడ రోడ్డు, బీటీఎస్, భారత్‌గ్యాస్ ఏరియా, దారుపాషకాలనీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారుల గమనించి సహకరించాలని కోరారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

నల్లగొండ: హైదరాబాద్ పబ్లిక్ స్కూల్(రామంతపూర్, బేగంపేట)లో 2025–26 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతిలో ప్రవేశాలకు అర్హులైన గిరిజన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఛత్రునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఉచితంగా దరఖాస్తులు పొంది ఈ నెల 8వతేదీ సాయంత్రం 5 గంటల లోపు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. ఈ నెల 12న మధ్యాహ్నం 3గంటలకు లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నంబర్ 08682 295715లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ: ఏటీసీ (అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్), ఐటీఐలలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో ఈ నెల 28 వరకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ (ఓల్డు) నల్లగొండ కాలేజీ ప్రిన్సిపాల్ ఎ.నర్సింహాచారి ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పూర్తయిన విద్యార్థులు అర్హులన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడంతో వారి మొబైల్ నంబర్ రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు నేరుగా దరఖాస్తుతో పాటు ఒరిజినల్స్‌తో ప్రవేశాలకు హాజరు కావాలన్నారు. విద్యార్థుల మెరిట్ ప్రకారం ప్రవేశాలు ఉంటాయన్నారు.

8న పశువైద్య శిబిరం

నల్లగొండ అగ్రికల్చర్ : జిల్లా కేంద్రంలోని గొల్లగూడ పెద్దబండ వద్ద ఈ నెల 8న ఉచిత గర్భకోశ పశువైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈశిబిరంలో తనతో పాటు కోరుట్ల పశువైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గోపాలక్రిష్ణ జిల్లా పశువైద్యశాల డాక్టర్ల బృందం పాల్గొంటారన్నారు. పాడి రైతులుఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు

అసైన్డ్‌దారులకు రక్షణ కల్పించాలి

చిట్యాల : అసైన్డ్ వ్యవసాయ భూముల్లో వ్యవసాయ పనులు చేస్తున్న అసైన్డ్‌దారులకు, వారి కుటుంబ సంబంధికులకు రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు రక్షణ కల్పించాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. అసైన్డ్‌దారులకు చెందిన భూములల్లో అక్రమణదారులకు అవకాశం కల్పించవద్దని కోరుతూ చిట్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం అసైన్డ్‌దారులు చెందిన కుటుంబీకులతో కలిసి నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆ అసైన్డ్‌దారులతో కలిసి తహసీల్దార్ క్రిష్ణనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల్ గోపాల్, పొన్న లక్ష్మారెడ్డి, ఉంద్రాతి క్రిష్ణ, నాగిళ్ల యాదయ్య, ఉయ్యాల లింగస్వామి, ఏనుగు నర్సిరెడ్డి, బైరు వెంకన్నగౌడ్ పాల్గొన్నారు.

విద్యా వలంటీర్ల నియామకం

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి గ్రామ పరిధిలోని ఎంపీఎల్ పరిశ్రమ యజమాన్యం సహకారంతో నేరడ, వట్టిమర్తి, నార్కట్‌పల్లి మండలం గోపాలయపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యా బోధనకుగాను వలంటీర్లను నియమించారు. మంగళవారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారికి నియామకపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ అజయ్‌కుమార్, జీఎం సదన్‌బాబు, పరిశ్రమ అధికారులు జోగారావు, కరుణకర్, వినయ్‌రెడ్డి, సాగర్ల నరేష్, నాయకులు నర్రా మోహన్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, దుబ్బాక రజనికాంత్‌రెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేయాలని వినతి

శాలిగౌరారం : మండలకేంద్రంలోని ఓ వైన్స్‌లో పనిచేస్తున్న స్థానిక ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సిబ్బందిపై దాడి చేసిన శాలిగౌరారం మండల బీజేపీ అధ్యక్షుడు తోట వినోద్‌ను అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కిరణ్, జిల్లా అధ్యక్షుడు సైదులు, నాయకులు భీంప్రసాద్, శ్రీనివాస్, సతీష్, కిరణ్, రఘు,పాల్గొన్నారు.

వలస కూలీలతో వరినాట్లు

- ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్న శ్రామికులు
- సకాలంలో పూర్తవుతున్న నాట్లు
- తీరిన కూలీల కొరత

కేతేపల్లి : మండలంలో వానాకాలం సీజన్ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతుండటంతో కూలీలకు డిమాండ్ ఏర్పడింది. స్థానికంగా కూలీల కొరత ఉండటంతో వ రిటనాట్లు వేసేందుకు అదును దాటి పోతుందనే ఉద్దేశ్యంతో రైతులు ఇతర ప్రాంతాల నుంచి కూలీలను తీసుకువచ్చి సకాలంలో నాటు పూర్తి చేసుకుంటున్నారు. సకాలంలో నాట్లు పూర్తి అవుతుండటంతో రైతులు వలస కూలీలపై ఆసక్తి చూపుతున్నారు.

వరినాట్లు ముమ్మరం

కేతేపల్లి మండలంలో వానాకాలం సీజన్‌లో రైతులు 20,500 ఎకరాల్లో వరిసాగు చేసే అవకాశముందని అధికారులు అంచనా వేశారు. ఇందులో మూసీ ఆయకట్టు కింద 12,500 ఎకరాలు, ఇతర జలవనరుల ఆధారంగా మరో 8000 ఎకరాలు సాగు చేస్తున్నారు. ఇరవై రోజుల క్రితం మూసీకి నీరు రావడంతో ఆయకట్టులో వరినాటు ఊపకందుకున్నాయి. రైతులందరూ ఒకేసారి వరినాట్లు వేసేందుకు ముందుకు రావడంతో కూలీల కొరత ఏర్పడింది. దీంతో పలు గ్రామాల్లోని రైతులు వలస కూలీలతో వరినాట్లు పూర్తి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్ రాష్ట్రాలకు చెందిన మహిళలు, పురుషులు బృందాలుగా ఏర్పడి వరి నాట్లేస్తున్నారు. 20రోజుల క్రితం ఆయా రాష్ట్రాల నుండి గుంపునకు 20మందికి చొప్పున ఇక్కడకు వచ్చిన


గుడివాడలో వరినాట్లు వేస్తున్న ఆంధ్రప్రాంత కూలీలు

కూలీలు గుడివాడ శివారులో ఉన్న గోడౌన్‌లో బస చేశారు. వలస వచ్చిన కూలీలు ఎకరాకు రూ.4500 నుంచి రూ.5000 వరకు గుత్తకు మాట్లాడుకొని గుడివాడ గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో నాట్లు వేస్తున్నారు. ఉదయం ఆరు గంటలకే నాట్లు ప్రారంభిస్తుండటంతో 20మంది బృందం గల కూలీలు రోజుకు ఆరు నుంచి ఏడెకరాల వరకు నాట్లు వేస్తున్నారు. నారు పీకటం, మోసుకపోవటం, నాటేయటం, ఎరువులు చల్లడం వంటి అన్ని పనులను వారే చూసుకుంటారు. మండలంలో ఇప్పటికే 15వేల ఎకరాల్లో వరి నాట్లు పూర్తయ్యాయి. ఒక్కో కూలీ 25 రోజుల్లో రూ.30వేల నుంచి రూ.35 వేల వరకు సంపాదిస్తున్నారు.

ప్రత్యేకంగా నాట్లు

వసల కూలీలు తాడుతో గ్రామీణ టెక్నాలజీని వాడుకుని క్రమ పద్ధతిలో నాట్లు వేస్తున్నారు. దీంతో పాయలు తీసే ఖర్చు తగ్గుతుంది. ప్రతి వరుసకు స్థలం వదులుతుండటంతో పంటకు, గాలి, వెలుతురు సమృద్ధిగా అందుతుందని, తద్వారా తెగుళ్ల సోకే అవకాశముండదని రైతులు చెబుతున్నారు. దీంతో రైతులకు పురుగుల మందుల భారం తగ్గుతుంది.

రైతులు ఆదరిస్తున్నారు



మాది ఆంధ్రాలోని క్రిష్ణా జిల్లా మాప్రాంతలో ఎక్కువగా చేపల చెరువులు ఉండడంతో అక్కడిప్పుడు వ్యవసాయ పనులు దొరకడం లేదు. మా గ్రామం నుంచి ఉపాధికోసం 40 మంది తెలంగాణకు వచ్చాం. సుమారు 100ఎకరాల్లో నాట్లు వేశాం. ఇక్కడి రైతులు మా పని మెచ్చుకుంటున్నారు. ఎకరానికి రూ.5వేలు ఇస్తున్నారు. మరో ఐదు రోజుల్లో స్వగ్రామానికి తిరిగి వెళ్లిపోతాం.

– సత్యనారాయణ, క్రిష్ణా జిల్లా.

కూలీల కొరతతోనే..



ఇక్కడ కూలీల కొరత తీవ్రంగా ఉంది. అత్యవసర సమయాల్లో ఎవరూ దొరకడం లేదు. దీంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన కూలీలతో వరినాట్లు వేయిస్తున్నాం. వీరు నాటు వేసే పద్ధతితో అనేక ప్రయోజనాలు ఉంటున్నాయి. కూలీల కొరత తీరడమే కాక సకాలంలో నాట్లు పూర్తవుతున్నాయి.

– ఎన్నమల్ల వెంకులు, రైతు, గుడివాడ

నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

- నల్లగొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ మునబ్ అహ్మద్

నల్లగొండ టూటౌన్ : గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో మున్సిపల్ ఇంజినీరింగ్, పారిశుద్ధ్య విభాగం ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రుల్లో విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రదేశాలు, నిమజ్జనం చేసే ప్రదేశాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు


మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్

చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఈఈ రాములు, డీఈలు అశోక్, శ్రీధర్ రెడ్డి, కార్తిక్, ఏఈలు దిలీప్, ప్రవీణ్, ఆసిం బాబా, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు.

మటన్ విక్రయాలకు అనుమతి ఇవ్వాలని వినతి


కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఆరెకటిక సంఘం నాయకులు

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని వివిధ రోడ్లపై ఉన్న ఫుట్‌పాత్‌లపై మటన్ వ్యాపారాన్ని అనుమతించాలని కోరుతూ మంగళవారం ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మటన్ విక్రయిస్తున్న తమను మున్సిపల్ సిబ్బంది వచ్చి ఫుట్‌పాత్‌లపై మటన్ వ్యాపారాన్ని బంద్ చేయాలని భయపెడుతున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ ఆరు నెలలలో అందరూ మడిగలు ఏర్పాటు చేసుకోవాలని అంతవరకు ఫుట్‌పాత్‌లపై మటన్ వ్యాపారాన్ని అనుమతిస్తామని తెలిపారు. వినతి అందజేసిన వారిలో సంఘం అధ్యక్షుడు గోగి కార్ శంకర్ జి, ప్రధాన కార్యదర్శి డబ్బికార్ రఘు ,ఉపాధ్యక్షులు డబ్బికార్ రాజా, కోశాధికారి గోగికారి రాజేందర్, అనిల్ కుమార్ ,అండే కార్ వెంకటేష్, గోవి కార్ శివ, సీహెచ్ పెంటోజీ ,కిషోర్, శ్రీను, ,ప్రేమ్ జి, నర్సోజి , దేవేందర్, రాజేందర్, రాజేందర్, అనిల్, యుగేందర్, ఈ, శ్రవణ్ , నరేష్, శ్రీను, లక్ష్మణ్ ,జి రాము, మణికంఠ, సాయిరాం ,చంద్రమోహన్, హరి కిషన్, గంగారాం ,నర్సింగ్ నాగరాజు ,గురువు చందర్, సోను ,కన్నయ్య, అక్బర్ ఉన్నారు.

‘డబుల్’ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలి

నల్లగొండ టౌన్ : గతంలో లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూం లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సీపీఎం డబుల్ బెడ్ రూం సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. 2017లో కలెక్టర్ ఆఫీస్ వెనుక భాగంలో 552 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం ప్రారంభించారన్నారు. పలు వార్డుల్లో ఫంక్షన్ హాల్లో సీసీ కెమెరా నిఘాలో లాటరీ ద్వారా 552 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. ఆగస్టు 15న లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి మిగిలిపోయిన మౌలిక సదుపాయాలను త్వరగా పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఏఓ మోతిలాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యుడు


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న లబ్ధిదారులు , సీపీఎం నాయకులు

ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం భిక్షం, తుమ్మల పద్మ, కోట్ల అశోక్ రెడ్డి, దండెంపల్లి సరోజ, గాదె నరసింహ, అవుట రవీందర్, గంజి రాజేష్, కీసర ప్రశాంతి, సిరాజుద్దీన్, పగిళ్ల జయమ్మ, వెంకటమ్మ, గౌసియా, విజయలక్ష్మి ,రజిని, ఝాన్సీ, యాదమ్మ, రవి, చెన్నకేశవులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు


నల్లగొండటౌన్: తల్లిపాలవారోత్సవాల్లో పాల్గొన్న సీడీపీఓ నిర్మల

నల్లగొండ టౌన్ : ప్రతి ఒక్కరూ శుభ్రత పాటించాలని సీడీపీఓ తూముల నిర్మల అన్నారు. మంగళవారం 11వ వార్డు ముత్యాలమ్మ కాలనీ లో తల్లిపాల వారోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు కచ్చితంగా ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు తాగిన శిశువులు జీవితాంతం బలంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. తల్లిపాలతో శిశువులో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మల్లేశ్వరి, అంగన్వాడీ టీచర్స్ ఉమామహేశ్వరి ,రమాదేవి, విజయ, సునీత, ఆయా అలివేలు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో మంగళవారం పీహెచ్‌సీ సిబ్బంది, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కెనపల్లి పీహెచ్‌సీ నుంచి తల్లిపాల వారోత్సవ ర్యాలీ ప్రారంభించారు. అనంతరం పీహెచ్‌సీ, ఐసీడీఎస్ సిబ్బంది మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రుపాల ప్రాముఖ్యతపై వివరించారు. ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే చిన్నారులకు ఇవ్వాలని సూచించారు. ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం బాలామృతం పిల్లలకు ఇవ్వాలన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎ. అంజమ్మ, డాక్టరు నిఖిత, విజయ, హెల్తు సూపర్‌వైజర్ డి. భారతి, శ్రీనివాస్, అంగన్‌వాడి టీచర్లు ప్రభావతి, డి.పద్మ, ఎం.అనిత, ఆశాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యం

కట్టంగూర్ : తల్లిపాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని సీడీపీఓ అఫ్రా అంజుమ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారదారాణి, వైద్యాధికారి శ్వేత, సీహెచ్ఓ నర్సింహ్మారావు, ఏఎన్ఎం వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, బిక్షవమ్మ, సైదమ్మ ఉన్నారు.

ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కట్టంగూర్ : ఆశావర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ నాయకులు పెంజర్ల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆశలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. అనంతరం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలిగా చెవుగోని ధనలక్ష్మి, గౌరవ అధ్యక్షులుగా పెంజర్ల సైదులు, ఉపాధ్యాక్షులుగా ఊట్కూరి పార్వతమ్మ, గద్దపాటి భారతి, ప్రధాన కార్యదర్శిగా భూపతి రేణుక, సహాయ కార్యదర్శిగా పెంజర్ల అనిత, కోశాధికారిగా రేణుక, సోషల్ మీడియా కన్వీనర్‌గా గడగోజు సుజాత, సంతోష ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో పొన్న అంజయ్య, తవిటి వెంకటమ్మ, పాడిచేటి సులోచన, చెరుకు జానకి ఉన్నారు.

మల్లారెడ్డి ఉద్యమ స్ఫూర్తి ఆదర్శనీయం

శాలిగౌరారం : సమాజంలో అంతరాలు లేని నూతన వ్యవస్థ కోసం జీవితాన్ని త్యాగం చేసిన పోరాటయోధుడు యానాల మల్లారెడ్డి ఉద్యమ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ అన్నారు. మండలంలోని ఊట్కూరు గ్రామంలో యానాల మల్లారెడ్డి 23వ వర్ధంతి వేడుకలు సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించిన నాయకులు ర్యాలీ అనంతరం గ్రామ ప్రధాన కూడలి వద్ద ఉన్న అమరవీరుల స్థూపంవద్ద మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి పోలే పవన్, రవి, నర్సయ్య, మండల నాయకులు లింగయ్య, శంకర్, బండారు వెంకన్న, సిలివేరు జానయ్య, వెంకటేశం, పాల్గొన్నారు.

ఆవు ప్రాణాలను కాపాడిన పశువైద్యులు

నల్లగొండ టౌన్ : ఈనడానికి అవస్థలు పడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆవుకు సకాలంలో వైద్యం అందించి దూడను బయటకు లాగి ఆవుతో పాటు దూడ ప్రాణాలను పశువైద్యులు కాపాడారు. ఈ ఘటన మంగళవారం బొట్టుగూడ ప్రాంతంలో రోడ్డుపక్కన ఆవు పడుకుని ఈనడానికి అవస్థలు పడుతుంది. దీనిని గమనించిన ప్రభుత్వ ఉద్యోగి చెన్నకేశవులు వెంటనే పశువైద్యశాలకు ఫోన్ చేసి సమాచారం అందించారు. వెంటనే జిల్లా బహుళార్ధక పశు వైద్యశాల ఏడీ డాక్టర్ రావిరాల మల్లిఖార్జున్ తన వైద్య బృందంతో బొట్టుగూడకు చేరుకుని ఈనడానికి అవస్థలు పడుతున్న ఆవుకు సరైన వైద్యం అందించి దూడను బయటకు తీశారు. ఆవుకు అవసరమైన మందులను అందించి ఆవు దూడ ప్రాణాలను కాపాడారు. పశువైద్య బృందంలో డాక్టర్లు పరమేష్, అనిల్‌కుమార్, తులసి ఉన్నారు, సకాలంలో వైద్యం అందించిన డాక్టర్లను కాలనీ వాసులు అభినందించారు.


ఆవుకు వైద్యం అందిస్తున్న పశు వైద్యులు

కబ్జాకు గురైన చెరువుల సర్వే చేపట్టాలి

- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు : నియోజకవర్గంలో కబ్జాకు గురవుతున్న చెరువులను సర్వే చేయాలని, వెంటనే ఆ కబ్జా భూమిని స్వాధీనం చేసుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా మంగళవారం ఆయన సొలిపురం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఆ గ్రామానికి రాకపోకలు నిర్వహించే రోడ్డులో ఉన్న వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరై రెండేళ్లు అయినా పనులు చేపట్టకపోవడంతో ఆ వంతెనను ఆయన పరిశీలించి పనులు చేపట్టకపోవడానికి ఎందుకు జాప్యం జరుగుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెండు, మూడు నెలల్లో వంతెన నిర్మాణం పూర్తి చేయించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అదే గ్రామంలోని గాంధీసాగర్ చెరువును పరిశీలించి ఆ చెరువు భూమి కబ్జాకు గురైయినట్లు గుర్తించి వెంటనే సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ పేరుతో రూ.లక్షల కోట్లు దోచుకుంది తప్ప ఎక్కడా చెరువుల అభివృద్ధి చేపట్టలేదన్నారు. రానున్న రోజులల్లో నియోజకవర్గంలోని ప్రతి చెరువుని అభివృద్ధిచేసి భూగర్భ జలాల పెంపుకు కృషిచేస్తానన్నారు.

విద్యుత్ సమస్య లేకుండా చేస్తా..

మునుగోడు నియోజకవర్గంలో ఏ ఒక గ్రామంలో కూడా విద్యుత్ సమస్యలేకుండా చేస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని కొరటికల్‌లో నూతనంగా నిర్మించిన సబ్‌స్టేషన్‌ను ఆయన


మునుగోడు : సొలిపురంలో కబ్జాకు గురైన గాంధీసాగర్ చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇప్పటికే దాదపు రూ. 70 కోట్ల నిధులు మంజూరు చేయించానన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూరు ఆర్‌డీఓ శ్రీదేవి, తహసీల్దార్ నరేష్, ఎంపీడీఓ ఈ. విజయభాస్కర్, ఐబీ డీఈ ప్రేమ్‌కుమార్, విద్యుత్ శాఖ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాంపల్లి : రైతులు విద్యుత్ సమస్యతో బాధపడకూడదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని నర్సింహులగూడెంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి 33/11 సబ్ స్టేషన్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ కుంభం శ్రీనివాస్ రెడ్డి, డీఈ సాగర్ రెడ్డి, ఏడీ విద్యాసాగర్, ఏఈ శివ ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ ఏలుగుటి వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, చిలుకూరి భిక్షం, వెంకటయ్య పాల్గొన్నారు.


చండూరు : భవిత కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ, చిత్రంలో ఎమ్మెల్యే, కలెక్టర్

భవిత కేంద్రం ప్రారంభం

చండూరు : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్మించన భవిత కేంద్రాన్ని మంగళవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌లు కలిసి ప్రారంభించారు. అనంతరం సరస్వతి దేవి విగ్రహానికి పూజలు చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. మానసిక వికలాంగులైన పిల్లలతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. మీపేర్లేంటి అని అడుగుతూ వారికి చాక్లెట్లు పంచుతూ వారితో గడిపారు. వారి తల్లితండ్రులతో మాట్లాడారు. వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. భవిత కేంద్రం పనితీరు, అక్కడ మానసిక వికలాంగులైన విద్యార్థులకు నిర్వహించే కార్యక్రమాలను కలెక్టర్ ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, డీఈఓ బిక్షపతి, ఆర్‌డీఓ శ్రీదేవి, ఎంపీడీఓ యాదగిరి, ఎంఈఓ సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్, మున్సిపల్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ దోటి సుజాతవెంకటేశ్‌యాదవ్, మండల పార్టీ కోఆర్డినేటర్ సత్యం, మండలాధ్యక్షుడు ఓంకారం, శ్రీనివాసులు, గిరిబాబు, మల్లేషం, పాల్గొన్నారు.

సైదులు కుటుంబానికి అండగా సీఐటీయూ


సైదులు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

నల్లగొండ టౌన్ : పానగల్లు ఎల్లమ్మ గుడి ఎదురుగా ఓ ఇంటి నిర్మాణంలో ప్రమాదవశాత్తు మరణించిన భవన నిర్మాణ కార్మికుడు గజ్జి సైదులు కుటుంబానికి సీఐటీయూ అండగా నిలిచింది. మంగళవారం ఆ సంఘం నాయకులు ఆ ఇంటి యజమానితో మాట్లాడి రూ. ఐదు లక్షల నష్టపరిహారం ఆ కుటుంబ సభ్యులకు ఇప్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్యలు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు యూనియన్‌లో సభ్యత్వం కలిగి ఉండాలని తెలిపారు. సంక్షేమ బోర్డు ద్వారా లేబర్ కార్డు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ కన్వీనర్ అవుట రవీందర్, మృతుడి భార్య గజ్జి పద్మ, లింగయ్య, సలిఓజు సైదాచారి, అద్దంకి నరసింహ, నోముల యాదయ్య, దేవరంపల్లి వెంకట్ రెడ్డి, చిన్న బత్తిని జయప్రకాష్, సాగర్ల మల్లయ్య, తవుడోజు నాగాచారి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

రామగిరి(నల్లగొండ) : న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థి రావుల వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు కోర్టులో న్యాయవాదులను కలిసి తనకు ఈ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలపించాలని అభ్యర్థించారు. తను నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లెంల వాసినని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నగేష్ సీనియర్ న్యాయవాదులు గోలి అమరేందర్ రెడ్డి, కాంచనపల్లి జవహర్, జి జవహరలాల్ మేరెడ్డి నరసింహారెడ్డి, సంధి శ్రీనివాస్ రెడ్డి, పల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జమీల్, కొండ శ్రీనివాస్, కిషోర్, నామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, భాస్కర్ రెడ్డి, మురళి, జెనిగల రాములు, అశోక్ నాంపల్లి నరసింహ, పెరుమల శేఖర్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న న్యాయవాది వెంకట్‌రెడ్డి

టై, బెల్ట్‌లు అందజేత


టై, బెల్ట్‌లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ నాగయ్య

నకిరేకల్ : నకిరేకల్ మండలం తాటికల్‌లోని జెడ్పీ హైస్కూల్‌లోని విద్యార్థులకు ముచ్చపోతుల నాగారాజు శిల్పి అందజేసిన టై,బెల్ట్‌లు మంగళవారం ఎంఈఓ నాగయ్య అందజేశారు. అదే గ్రామానికి చెందిన మరో దాత బొంగరాల చంద్రశేఖర్ విద్యార్థుల షూ కోసం రూ.10 వేలు విరాళంగా అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు చనగాని కృష్ణ , పొల్లేగోని మల్లయ్య ఉన్నారు.

11న చేయూత పెన్షన్‌దారుల మహాసభ

చిట్యాల : ఆసరా పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం పెంచాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 11న చిట్యాల పట్టణ కేంద్రంలో చేయూత, ఆసరా పింఛన్‌దారుల మహాసభ నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేశ్ మాదిగ తెలిపారు. చిట్యాలలో మంగళవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ నకిరేకల్, మునుగోడు నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా మంద క్రిష్ణమాదిగ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో ఆసరా పింఛన్‌దారులు, ఇరిగి శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో శ్రీనివాస్, మేడి శంకర్, వెంకన్న యాదవ్, గోపాల్, నక్క క్రిష్ణ, మేడి క్రిష్ణ, మాచర్ల సుదర్శన్, రవీందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ నూతన కమిటీ ఎన్నిక


శేఖర్, అధ్యక్షుడు


శివప్రసాద్, కార్యదర్శి

కట్టంగూర్ : మండలకేంద్రంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాసులు, జిల్లా గ్యాట్ లీడర్ ఎర్ర శంభు లింగారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో లయన్స్ క్లబ్‌ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా మండలంలోని ఈదులూరు గ్రామానికి చెందిన చిక్కు శేఖర్, కార్యదర్శిగా కట్టంగూర్‌కు చెందిన గుడిపాటి శివప్రసాద్, ట్రెజరర్‌గా పి రాములు, ఉపాధ్యాక్షులుగా రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రెటరీగా బసవోజు వినోద్‌కుమార్, జీఎస్‌టీగా ఆకవరపు బ్రహ్మాచారి, జీఎంటీగా కక్కిరేణి నవీన్, జీఈటీగా తవిడబోయిన నర్సింహ, ఎల్‌సీఐఎఫ్‌గా బొల్లోజు వెంకటాచారి, ప్రచారకర్తగా చెరుకు శ్రీనివాస్, గౌరవ సలహాదారుడిగా పున్న సుందరయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్‌ను మండలంలో బలోపేతం చేసి సామాజిక కార్యక్రమాలు చేపట్టేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా డీసీ మెంబర్ డెంకెల సత్యనారాయణ, అంజిరెడ్డి, నకిరేకంటి శంకర్, జిల్లా ఉపేందర్, కమిటీ సభ్యులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నల్లగొండ టౌన్ : మున్సిపాలిటీల పరిధితో పాటు మండలంలోని పలు గ్రామాల్లో మృతిచెందిన మాదిగ సామాజిక కుటుంబాలకు మంగళవారం మాదిగ జేఏసీ, మహనీయుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శేషమ్మ గూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన పేర్ల శోభ కుటుంబానికి రూ.5వేలు, మాన్యం చెల్కలో మృతురాలు కత్తులు సోమమ్మ కుటుంబానికి రూ.వేయి, మంచినీటి సౌకర్యం, భోజన సాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పెరిక ఉమామహేశ్వర్, పెరిక కరణ్ జయరాజ్, తీగల జాన్ శాస్త్రీ, కత్తుల జగన్ కుమార్, చింత శివ రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఇరిగి ప్రసాద్, పెరిక హరిప్రసాద్ పాల్గొన్నారు.